సూర్య
www.suryaa.com
17వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,12 మే 2024
1


# దగ్గుబాటి, నల్లమిల్లి రోడ్ షో... బ్రహ్మరథం పట్టిన ప్రజలు




**బిక్కవోలు, మేజర్ న్యూస్ :** ప్రచార పర్వంలో చివరి రోజైన శనివారం రోజున రాజమహేంద్రవరం పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి, అనపర్తి అసెంబ్లీ ఎన్డీఏ అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మండలంలో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. మండలంలోని, బలబద్రపురం గ్రామంలో మొదలైన రోడ్ షో తోసిపూడి, కొమరిపాలెం, పందలపాక, పైన, రాజుపాలెం మీదుగా గంగ్రేడు, పుట్టకొండ, సంపర, కాంగ్రేగుల, శహపురం, అచ్యుత పురత్రయం, రామేశ్వరం వరకు సాగింది. రామేశ్వరం తో రోడ్ షో ముగిసింది. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికార వైసిపి పార్టీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో విఫలమైందని, రైతులు సాగునీటికి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని మేం అధికారంలోకి రాగానే రైతులకు సాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పురందేశ్వరి మాట్లాడుతూ ఈ ర్యాలీని చూస్తుంటే ప్రచార ర్యాలీలా లేదని, విజయోత్సవ ర్యాలీని తలపించిందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దోచుకున్నారని, రైతులను, మహిళలను, రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేశారని, ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అటువంటి రాక్షస ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దించాలని, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పార్లమెంటు అభ్యర్థిగా నన్ను, అసెంబ్లీ అభ్యర్థిగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని తమ అమూల్యమైన రెండు ఓట్లను కమలం గుర్తుపై వేసి మమ్ములను అఖండ విజయంతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ష్..గప్‌చుప్



- మూగబోయిన మైకులు - అమల్లోకి ఆంక్షలు
- సర్వశక్తులు ఒడ్డి ప్రచారం నిర్వహించిన రాజకీయ పార్టీలు
- ముగిసిన సార్వత్రిక ఎన్నికల ప్రచారం
- మే 13న పోలింగ్
- 'సైలెంట్ పీరియడ్'లో ఇతర ప్రాంతాల వ్యక్తులు ఎవరూ ఉండకూడదు
- మిగిలింది ప్రలోభాల పర్వం

## మొదలైన నిశ్శబ్ద యుద్ధం...!





**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6 గంటలకు ముగిసింది. గత నెల ఏప్రిల్ 18న నోటిఫికేషన్ విడుదలైనప్పటి నుంచి ప్రచారంతో హోరెత్తించిన రాజకీయ పార్టీల మైకులు మూగబోయాయి. మే 13న జరిగే పోలింగ్‌కు కొన్ని గంటల ముందు ఎటువంటి ప్రచారం లేకుండా నిశ్శబ్దం కాలం అమల్లోకి వచ్చేసింది. ఈ సమయంలో ఎటువంటి సర్వేలు, ఎగ్జిట్ పోల్స్ ప్రచురించడం, ప్రసారం చేయకూడదు.

పోలింగ్ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ నివాస్ చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. హింసకు, రీ పోలింగ్‌కు తావు లేకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను, పోలీసు శాఖను ఆదేశించారు .శాసనసభ, పార్లమెంటు ఎన్నికల ప్రచార ఘట్టం ముగిసింది. ఇక ఓటర్ నాడిని పసిగట్టి అందుకు తగ్గట్లు ప్రీపోల్ వ్యూహాలనుఅమలు చేయడమేమిగిలింది. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి ఎన్నికల్లో ఓటరు తీర్పుఎవరికి అనుకూలంగా ఉండబోతోందో అర్థం కాక తలపండినరాజకీయవిశ్లేషకులే చెప్పలేకపోతు న్నారు. అటు ప్రభుత్వ వ్యతిరేక గాలిబలంగా కనిపిస్తున్నా... వ్యతిరేకతనం ఓటుగా మార్చుకునే శక్తి విపక్షాలకు ఉందా లేదా అన్నది వచ్చే 24 గంటల్లో తేలిపోనుంది. మరోవైపు అధికార పార్టీ అభ్యర్థులు కూడా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో లబ్ధిదారులు ఓటు వేసినా చాలు తమ విజయం ఖామన్న ధీమాతోపైకి గంభీరంగా కనిపిస్తున్నా లోలోపల ఓటరు కరుణిస్తాడా ?లేదా ?అన్నశంక పీడిస్తోంది.దాంతో పోల్ మేనేజ్ మెంట్‌పై దృష్టి సారించి గుంభనంగాపనికానిచ్చేస్తున్నారు.శనివారంఆరు గంటలకు ప్రచారపర్వం ముగిసిపోవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులతోపాటు ఆయా పార్టీలకు చెందిన ముఖ్య నేతలు, ద్వితీయ శ్రేణినాయకులు ఉరుకులు పరుగులపై గ్రామాలకు చేరుకొని ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నికల ఘట్టంలో గత 40 రోజులు ఒక వంతయితే వచ్చే 24 గంటలు అత్యంత కీలక సమయం కావడంతో ఎలాంటి హడావుడి లేకుండా అభ్యర్థులంతా ఓటర్లను మనీ, మందు, విందులతో తమకు అనుకూలంగా ఉండేలా కట్టిపడేసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 55లక్షలమంది ఓటుహక్కు వినియోగిం చుకోనున్నారు.. మొత్తానికి ప్రచారం ముగిసిపోవడంతో అభ్యర్థులు పోల్ మేనేజ్‌మెంట్‌పై గుట్టుగా పని చేసుకుంటున్నారు.

ఉపన్యాసాల హోరు ఆగింది... మైకుల శబ్దాలకు తెర పడింది. ర్యాలీ జోరు కనిపించకుండా పోయింది. భారీ సభలకు విరామం కలిగింది. శనివారం సాయంత్రం ఆరు గంటలతో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగిసింది. పల్లెలు, పట్టణాలు, నగరాలు మూగబోయాయి. ఇప్పటివరకు ర్యాలీలు, సభలు, రోడ్ షోలతో దద్దరిల్లిన వాతావరణం ఒక్కసారిగా ప్రశాంతంగా మారింది. ఒక్కో పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు అన్నిప్రాంతాల్లోప్రచారం నిర్వహించారు. అగ్రనేతలు ప్రచారంతో హోరెత్తించారు. రోడ్ షోలు, కార్నర్ మీటింగ్‌లు పెట్టి తమను, తమ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రచార పర్వం ముగియడంతో పార్టీల అభ్యర్థులు ఓటర్ల ఇంటిబాట పట్టనున్నారు. ప్రలోభాల పర్వానికి తెర లేపనున్నారు.

## భక్త జనంతో పులకించిన వాడపల్లి క్షేత్రం





**ఆత్రేయపురం,మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి క్షేత్రం భక్త జనంతో పులకించింది. చందన స్వరూపుడు శ్రీనివాసుడుగా స్వామివారు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు దర్శనమిచ్చి అభయ ప్రదానం చేశారు. ఆలయ ఆవరణ అంతా భక్తులగోవిందనామ స్మరణతో మార్మోగింది. స్వామివారికి సుప్రభాత సేవ నీరాజనం మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. తెలుగు రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.32 లక్షలు సమకూరింది. ఆలయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ భూపతిరాజు కిషోర్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## వేట్లపాలెంలో దొరబాబు ఎన్నికల ప్రచారం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల ప్రచారం లో చివరి రోజులో భాగంగా శనివారం సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు ఆధ్వర్య ంలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు కుటుంబంతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. 40 సంవత్సరాల తర్వాత స్థానికుడినైనా తనకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరుతూ ప్రచార వాహనంపై గ్రామంలో తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితులకు న్యాయం చేస్తా

### -బిజెపి అభ్యర్థి కొత్తపల్లి గీత



**కూనవరం,మేజర్ న్యూస్ :** కూనవరం బస్టాండ్ ఆవరణలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నాడు ఆమె ప్రసంగిస్తూ పోలవరం నిర్వాసితులందరికీ న్యాయం చేస్తానని వరదలు సమయంలో ఆదుకుంటాననిఏకష్టం వచ్చినా నష్టం వచ్చిన మీకోసం పనిచేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే టిడిపి అభ్యర్థి మిరియాల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు గుద్దితే ఫ్యాన్ రెక్కలు ఊడిపోవాలి

### -జనసేన తుని నియోజకవర్గ ఇంచార్జ్ దేవు






**తుని, మేజర్ న్యూస్ :** మే 13 తేదిన మీరు వేసే ఓట్లతో ఫ్యాన్ రెక్కలు ఊడి కింద పడాలని జనసేన కాకినాడ పార్లమెంట్ కమిటీ సభ్యులు,తుని నియోజకవర్గ ఇంచార్జ్ దేవు మధు వీరేష్ అన్నారు.గుడ్ మార్నింగ్ జనసేన కార్యక్రమం శనివారం తుని మాయెక్కెట్ యార్డ్ , మ్యాంగో మార్కెట్ లలో నిర్వహించి అక్కడ ఉన్న వారికి టీ అందించారు. కూటమి కాకినాడ ఎంపి అభ్యర్థి టీటైం ఉదయ్ కి 9నెంబర్ గాజు గ్లాసు గుర్తు ,కూటమి తుని అసెంబ్లీ అభ్యర్థిని యనమల దివ్యకి 4 నెంబర్లో సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలుపించాలని ...జూన్ నెల నుంచే అవ్వాతాతలకు రూ 4000 వృద్ధాప్య బృతి, ఉచితంగా మూడు గ్యాస్ బండలు , ఉచిత బస్సు లో ప్రయాణం తో పాటు యువతకు 20 లక్షల ఉద్యోగాలు కూటమి ప్రభుత్వం లో సాధ్యం అన్నారు.జనసేన నాయకులు నల్ల వాసు (బుల్లేట్ వాసు) మాట్లాడుతూ సూపర్ 6 పథకాలు ప్రజలకు గొప్ప వరం అన్నారు.శైకో పోతేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతాయన్నారు .అందరికీ టీ పంపిణీ చేస్తూ ఓటర్లను కలసి అభ్యర్ధించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల ఉపాధ్యక్షురాలు సుంకర కృష్ణ వేణి మాట్లాడుతూ ప్రతీ మహిళకి రక్షణ, స్వేచ్ఛ పవన్ కళ్యాణ్ హామీ అన్నారు.రూ 1500 మహిళల ప్రతీ నెల అందుతుందన్నారు. కూటమిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాలాజీ, ప్రవీణ్,మెగలి నాయుడు పాల్గొన్నారు.

## కమలందే ప్రభంజనం

- -ఎక్కడికి వెళ్ళినా ఒకటే మాట
- -సైకో పోవాలి.. కూటమి రావాలి
- -భారీ మెజారిటీతో నల్లమిల్లి గెలుపు ఖాయం
- -పెదపూడిలో కూటమి శ్రేణులు ఆనందం



**పెదపూడి,మేజర్‌న్యూస్ :** పెదపూడి, బిక్కవోలు మండలాల్లో బీజేపీ అభ్యర్థులు రోడ్ షో తో సందడి చేసారు. భారీగా బైకులు, కార్లతో గ్రామాల్లో పర్యటిస్తూ జై నల్లమిల్లి, జై జై పురందేశ్వరి అంటూ నినాదాలతో హోరెత్తించారు. సైకో పోవాలి కూటమి రావాలి అంటూ నినదించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ తాము ఎక్కడికి వెళ్లినా కమలం ప్రభంజనమే కనిపిస్తోందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా తాము ఆడగ కుండానే వైసిపి ప్రభుత్వం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రౌడియుజం తమకు వద్దని ప్రజలు స్పష్టమైన అభిప్రాయంతో వున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రావడం ఖాయమని, ముఖ్యంగా ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని, ఎంపీ గా దగ్గుపాటి పురందేశ్వరి ని భారీ మెజారిటీ తో గెలిపించి తీరుతామాని ధీమా వ్యక్తం చేశారు.

# తనిఖీలా..? షో పుటప్ నా..?

- డాబు దర్పం ప్రదర్శన
- ఐఏఎస్, ఐపిఎస్ ల్లా ఫోజులు
- పక్కనుంచి వెళ్లిపోతున్న నోట్లకట్టలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల సమయం. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ప్రభుత్వ విభాగం ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేసింది. ముఖ్యంగా నియోజకవర్గానికి ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్ లు ఏర్పాటు చేసింది. ఇందులో ఓ మండలస్థాయి అధికారి, పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి హెడ్ కానిస్టేబుల్ లేదా ఏఎస్ఐ, ఓ సచివాలయ సిబ్బందిని నియమిస్తున్నారు. ఇక్కడ పోలీసులు, మండల స్థాయి అధికారులు నిజాయితీగా పని చేస్తున్నారు. కానీ సచివాలయం నుంచి వచ్చిన సిబ్బంది ఈ స్క్వాడ్ లో నియామకం పెద్ద పదవిలా భావిస్తున్నారు. తమకు తాము ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్లా ఫీల్ అవుతున్నారు. ఓ పక్క నుంచి నోట్ల కట్టలు వెళ్లిపోతూనే ఉన్నాయి. పట్టించుకునే నాధుడు లేడు. కిందిస్థాయి ఉద్యోగులకు స్క్వాడ్ లో తనిఖీ చేయమని మాత్రమే మార్గదర్శకాలు జారీ చేశారు. ఒక వ్యక్తి వద్ద 50 వేల రూపాయల వరకు ఉండొచ్చు. అది దాటి ఒక రూపాయి ఉన్నా లెక్కలు చెప్పాలి. కానీ ఈ స్క్వాడ్ లో పోలీసులు కేవలం వాహనం ఆపుతున్నారు. మండల స్థాయి అధికారి పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ టీమ్‌కు అధికారికంగా ఒక వాహనాన్ని ఇచ్చారు. ఆ వాహనంపై 360 డిగ్రీలలో తిరిగే కెమెరా ఉంటుంది. పది మీటర్ల వరకు మాట్లాడుకున్నది కూడా రికార్డు చేస్తుంది. అందుకోసం ఈ వాహనాలను దూరంగా పెడుతున్నారు. వాహనాలు దూరంగా పెట్టి తనిఖీలకు శ్రీకారం చుడుతున్నారు. కొందరి వద్ద డబ్బులు తీసుకుని వాహనాలు వదిలేస్తున్నారు. మరికొందరిని బట్టలిప్పి చూపించమంటున్నారు. వాస్తవానికి బట్టలిప్పి చూపించే సంస్కారం, నిబంధన ఎక్కడా లేదు. స్క్వాడ్ లో మహిళలు అక్కడక్కడ మాత్రమే ఉన్నారు. మగవారు ఉన్నచోట మహిళలు రోడ్డుపై బట్టలు ఎలా విప్పుతారు. ముఖ్యంగా కాకినాడ రూరల్ లో ఈ బట్టలు విప్పే విధానం అమలవుతోంది. కాకినాడ రూరల్‌కు సంబంధించి ఆరో నెంబర్ స్క్వాడ్ లో తిమ్మాపురం ఏఎస్ఐ, రూరల్ మండల్ విద్యాశాఖ అధికారితోపాటు రెండుసార్లు డిప్యూటేషన్ తెచ్చుకున్న సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉన్నారు. అతను సామర్లకోట మండలంలోని నవర సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌గా నియమితులయ్యారు. అపుడే అతనిపై పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. అక్కడి నుంచి కాకినాడ రూరల్ సూర్యారావుపేట వచ్చారు. మళ్ళీ అక్కడి నుంచి సర్పవరం వెళ్లారు. ఒక ఉద్యోగికి ఇన్ని డిప్యూటేషన్లు ఎలా వచ్చాయి అన్నది ఆశ్చర్యకరం. అధికారులే అతని పేరు చెప్తే బాబోయ్ అంటున్నారు. ఆ ఉద్యోగి కాకినాడ రూరల్ పరిధిలో తనిఖీలు చేస్తూ కేవలం మగవారిని బట్టలిప్పి చూపించమన్నారు. దానిని అక్కడ ఉన్న పోలీస్ అధికారి, మండల స్థాయి అధికారి వద్దని చెబుతున్నా వినకుండా తాను స్క్వాడ్ ప్రతినిధిని విప్పాల్సిందే అంటున్నాడు. ఇది చూసి అతను మగవాడా లేక హిజ్రానా అన్న అనుమానం కలుగుతోంది. ఇలాంటివారిని నియమించడం ద్వారా భారీ ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కాకినాడ రూరల్ రిటర్నింగ్ అధికారి ఎలాంటి ఆరోపణలు పట్టించుకోవడం లేదు. కార్యాలయం వదిలి రావడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సదురు మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్ బట్టలు విప్పించి వీడియో చిత్రీకరించడం మానవ హక్కుల ఉల్లంఘన కింద వస్తుందని పలువురు చెబుతున్నారు. దీనిపై ఇప్పటికే అతనిపై జిల్లా పరిషత్ సీఈవో, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్, రూరల్ ఎండిఓ కు ఫిర్యాదు వెళ్ళింది. దీనిపై అధికారులు చర్యలు తీసుకుంటారా లేక హిజ్రాగా వ్యవహరిస్తున్న అతనిని చూసీచూడనట్టు వదిలేస్తారా వేచి చూడాల్సిందే.

## ఎన్నికల వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 13వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల విధులకు వచ్చిన అధికారులు, సిబ్బందికి సంబంధించిన వాహనాలు ట్రాఫిక్ లో చిక్కుకోకుండా ఎక్కడికక్కడ వాహనాల పార్కింగ్ లు ఏర్పాటు చేయడం జరిగిందని 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో శనివారం 53 నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన అధికారులు సిబ్బంది వారి సొంత వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు, రెండు చక్ర వాహనాలు పార్కింగ్ తీసుకునే విధంగా ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక ఖాళీ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా సెక్టార్ అధికారులకు సంబంధించిన వాహనాలు లెనోరా ఆసుపత్రి ప్రాంగణంలో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికలు నిర్వహించే ప్రొసీడింగ్ అధికారులకు, అసిస్టెంట్ ప్రొసైడింగ్ అధికారులకు, ఇతర ఎన్నికల సిబ్బందికి పోలింగ్ కేంద్రాలకు తరలించే బస్సులు, బొలెరో వాహనాలు ప్రభుత్వ జూనియర్ కాలేజీ దగ్గర ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లోనే ఏటపాక, చింతూరు, వి.ఆర్. పురం, కూనవరం, వై.రామవరం మండలాలకు సంబంధించిన వాహనాలకు పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా రంపచోడవరం, దేవీపట్నం, గంగవరం, రాజవొమ్మంగి, అడ్డతీగల మండలాలకు సంబంధించిన వాహనాలను లెనోరా కాలేజీ ప్రాంగణంలో వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికలకు వచ్చిన అధికారులకు సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి వారి వాహనాలకు ఎక్కడికి అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ఈ ఎన్నికలు నిర్వహించుటకు వచ్చు అధికారులు సిబ్బంది ఈ పార్కింగ్ సౌకర్యం వాడుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలియజేయడం జరిగింది.

ఘాట్ రోడ్డులో భారీ వాహనాలు నిషేధం :ఈనెల 13వ తేదీన సార్వత్రిక ఎన్నికల సంబంధించిన వాహనాలకు అడ్డంకులు లేకుండా మారేడుమిల్లి, చింతూరు మధ్య ఘాట్ రోడ్డులో భారీ వాహనాలకు మూడు రోజులపాటు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు ఉండదని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 13వ తేదీన జరుగు సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల సిబ్బందికి, ఎన్నికల అధికారులకు సంబంధించిన వాహనాలు మారేడుమిల్లి ఘాటీలో ట్రాఫిక్ జామ్ కాకుండా ఈనెల 12వ తేదీ నుండి ఈనెల 14వ తేదీ ఉదయం వరకు భారీ వాహనాలను ఘాట్ రోడ్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికలు నిర్వహించే అధికారులకు సిబ్బందికి బస్సులు, బొలెరో వాహనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలియజేయడం జరిగింది.

# ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీకి 23 కౌంటర్లు



### - రిటర్నింగ్ అధికారి ప్రశాంత్ కుమార్

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఈనెల 13వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఎన్నికల సామాగ్రి పోలింగ్ కేంద్రాల అధికారులకు, సిబ్బందికి రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రిసెప్షన్ సెంటర్ ద్వారా అందజేయడం జరుగుతుందని రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి యస్.ప్రశాంత్ కుమార్ తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ లో తాసిల్దారులు, సెక్టార్ అధికారులు, డిప్యూటీ తాసిల్దారులు, అదేవిధంగా ఎన్నికల సామాగ్రి అందజేసే అధికారులతో రిటర్నింగ్ అధికారి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి యస్. ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 13న జరుగు సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ రిసెప్షన్ సెంటర్లో ఎన్నికల సామాగ్రి ఎన్నికల అధికారులకు ఎన్నికల సిబ్బందికి అందజేయుటకు 23 కౌంటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. 399 పోలింగ్ కేంద్రాలలో పర్యవేక్షణ కొరకు ఎక్కడికక్కడ మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల సామాగ్రి ఎన్నికల అధికారులకు సిబ్బందికి అందజేసే విధంగా అసెంబ్లీకి, పార్లమెంటుకు వేరువేరుగా ఇంచార్జి లను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల విధులకు వచ్చిన అధికారులకు సిబ్బందికి టిఫిన్, భోజన సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పిడిఎంఎస్ యాప్ పర్యవేక్షణ కొరకు ఇన్చార్జిని నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల విధులకు వచ్చిన అధికారులకు, సిబ్బందికి ఏ కౌంటర్లో రిపోర్ట్ చేయాలో తెలుసుకునేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ఇన్చార్జిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతీ పోలింగ్ కేంద్రానికి సామాగ్రికి సంబంధించిన చెక్ లిస్ట్ సంబంధిత అధికారులు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐదు పోలింగ్ కేంద్రాలకు సంబంధించి అధికారులు, సిబ్బందికి ఒక్కొక్క బస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రిసెప్షన్ సెంటర్ ఉదయం 6గంటల నుండి ప్రారంభమవుతుందని, అదేవిధంగా ఈ ప్రక్రియ మొత్తం 12 గంటలకు పూర్తయ్యే విధంగా అధికారులను సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. అదేవిధంగా 399 పోలింగ్ కేంద్రాలకు 59 మంది సెక్టార్ అధికారులను, 73 మంది రూట్ అధికారులను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం రిసెప్షన్ సెంటర్‌లో ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి పరిశీలించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.దేవేంద్రుడు, తాసిల్దారులు నజీముల్లా, కృష్ణ జ్యోతి, ఏ.వి. రమణ, సత్యనారాయణ, చలపతిరావు, నాగమణి, సత్య సులోచన, నాగరాజు, డిప్యూటీ తాసిల్దారులు బి.రాజు, స్వామి, ఎ. సత్యనారాయణ, శివ, శ్రీధర్, చైతన్య, సరిత, వీరభద్రరావు, రవీంద్రబాబు, విశ్వనాధ్, డిఎల్‌పిఓ రఘునందన్, ఎంపీడీవోలు హరికృష్ణ, వీర కిషోర్, సిడిపిఓ సంధ్యారాణి, ఏయంఓ శ్రీహరి, వివిధ శాఖలకు సంబంధించి ఎన్నికల విధులకు నియమించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# శృంగార వల్లభ స్వామి దర్శనానికి పోటెత్తిన భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.2,55,790/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.66,868/-లు, కేశఖండన ద్వారా రూ.8,600/-, తులాభారం ద్వారా రూ.350/-, శ్రీ స్వామి వారి కానుక ద్వారా రూ.2800/- వెరశి రూ.3,34,408/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. దేవస్థానం ఆధ్వర్యంలో వేసవి దృష్ట్యా క్యూలైన్‌లో ఉన్న భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పోలింగ్ బూత్‌లను పరిశీలించిన ఎంసిసి కన్వీనర్ ఉషారాణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** 2024 సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దాపురం ఆర్వో జె.సీతారామారావు సూచనలతో పెద్దాపురం మండలంలోని పలు పోలింగ్ బూత్‌లను మండల ఎంసిసి కన్వీనర్ మరియు ఎంపిడిఓ ఎం.ఉషారాణి శనివారం పరిశీలించారు. దీనిలో భాగంగా ఆర్.బి.కొత్తూరు, ఆర్.బి.పట్నం గ్రామాలలోని పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తూ పోలింగ్ బూత్‌లో విద్యుత్, మంచినీటి, వికలాంగులు ఓటేసేందుకు ర్యాంపులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ఆమె తెలుపుతూ మండలంలోని 31 పోలింగ్ బూత్‌ల వద్ద 13వ తేదిన జరగబోవు సాధారణ ఎన్నికలకు వికలాంగులకు ఓట్లు వేసేందుకు వీలుగా ప్రతీ పోలింగ్ బూత్ వద్ద వీల్‌చైర్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని ఎంసిసి కన్వీనర్ తెలిపారు. ఆమె వెంట పంచాయతీ సెక్రటరీలు జ్యోతుల పద్మరాజు, ఫణి కుమార్, సిబ్బంది లక్ష్మణరావు, తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
ఆదివారం
12 మే 2024



# రూరల్ రూలర్ ఎవరు..?

- ముగిసిన ప్రచార ఘట్టం..!
- తెరదీసిన ప్రలోభాల పర్వం..!
- కన్నబాబు మూడోసారి నెగ్గేనా..?
- పంతం అసెంబ్లీలో అడుగిడేనా..?





**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కాకినాడ జిల్లాలో పిఠాపురం నియోజవర్గం తరువాత అంతే ప్రతిష్ట కలిగిన నియోజకవర్గం కాకినాడ రూరల్. ఈ నియోజకవర్గంలో ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయి. ముఖ్యంగా ఇది పారిశ్రామిక వాడ. అదేవిధంగా సహజ వనరులు, పోర్టులు ఈ నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయి. దీంతో కాకినాడ రూరల్‌పై జెండా ఎగరేయడానికి అన్ని పార్టీలు మక్కువ చూపుతాయి. 2009లో ఈ నియోజకవర్గం ఏర్పడింది. తొలిసారిగా ప్రజారాజ్యం నుంచి కురసాల కన్నబాబు పోటీ చేసి విజయం సాధించారు. హైదరాబాదు నుంచి వచ్చి ఆయన పోటీ చేసి కాపు సామాజికవర్గం అండతో విజయ బావుటా ఎగురవేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజారాజ్యం కేవలం 18 సీట్లు గెలిస్తే అందులో కాకినాడ రూరల్, పిఠాపురం ఉన్నాయి. ప్రస్తుతం పిఠాపురం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్నారు. ఆయన గెలుపు ఖాయం. మెజారిటీ తగ్గుతుంది అని చెబుతున్నారు.

.. ఇక రూరల్‌కి వస్తే కన్నబాబు ఇప్పటివరకు మూడుసార్లు పోటీ చేసి రెండుసార్లు నెగ్గారు. 2009లో విజయం సాధించారు. 2014లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 48 వేల ఓట్లు పైగా సాధించి ఓటమి చెందారు. మూడోసారి 2019లో వైసీపీ నుంచి గెలిచి మంత్రి పదవి కూడా చేపట్టారు. నాలుగోసారి ఈ ఎన్నికల్లో తలబడుతున్నారు. 2019లో ఆయన మీదే జనసేన అభ్యర్థి నానాజీ ఓడిపోయారు. 2024లో రెండోసారి పతం, కన్నబాబుపై పోటీ చేస్తున్నారు. ఇద్దరూ కాపు సామాజికవర్గంకు చెందినవారే. ఇక్కడ నుంచి కాంగ్రెస్‌తోపాటు వైసిపి తిరుగుబాటు అభ్యర్థిగా ఉన్న డాక్టర్ పితాని అన్నవరం కూడా పోటీలో ఉన్నారు. కాంగ్రెస్, ఇతర ఇండిపెండెంట్‌లు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. పితాని అన్నవరం సుమారు రెండు వేల ఓట్లు వరకు చీలుస్తారని చెప్తున్నారు. కన్నబాబు స్వతహాగా మంచి వ్యక్తి. గౌరవంతో మాట్లాడుతారు. ప్రతిపక్షాలపై ఆరోపణ చేసినప్పుడు కూడా ఆయన సంస్కారంగానే మాట్లాడుతారు అన్న పేరు ఉంది. ఉన్నత స్థాయి జర్నలిస్టుగా పనిచేసిన అనుభవం ఉంది. ఆరు శాఖల మంత్రిగా పనిచేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసారు. మూడోసారి విజయం దక్కించుకుని రూరల్ కు రూలర్ కావాలని కష్టపడుతున్నారు. అయితే కొందరు ఆయనతో పని చేయించుకున్న వ్యక్తులు కీలక ఎన్నికల సమయంలో పక్కకు జరిగారు. అది ఆయనకు మైనస్ గా ఉంది. పవన్ కళ్యాణ్ రూరల్ లో మీటింగ్ పెట్టి కన్నబాబు పై ఆరోపణలు చేశారు. అయితే 2019లో కూడా ఇలాగే చేశారు, తాను గెలిచాను, మళ్ళీ 2024లో పవన్ వచ్చారు తిట్టారు, మళ్ళీ గెలుస్తాను అంటున్నారు కన్నబాబు.జనసేన అభ్యర్థి పంతం నానాజీ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. ఆయన ఇటీవల శస్త్రచికిత్స కూడా చేయించుకున్నారు. దాంతో పెద్దగా తిరగలేకపోయారు. కేడర్ మాత్రం తిరిగింది. ఆయనపై కాకినాడ సిటీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి తరచూ తీవ్రమైన ఆరోపణలు చేస్తూ వచ్చారు. నానాజీ వాడు, వీడు అంటూ ఏక వచనంతో మాట్లాడుతారు. దూషిస్తారు. కేవలం దూషణలతోనే మాట్లాడతారన్న విమర్శలున్నాయి. మీ ఇంటిలో పేకాట జరగనిదే నీ ఇల్లు గడవదు అంటూ నానాజీ ని ద్వారంపూడి తీవ్రంగా విమర్శించారు. దానికి నానాజీ కౌంటర్ కూడా ఇచ్చారు. పార్టీ ఇచ్చిన నిధులు మాత్రమే ఆయనకు ఉపయోగపడుతున్నాయి. ఇలాంటి నేపథ్యంలో అర్ధబలం, అంగబలం పుష్కలంగా ఉన్న కన్నబాబుతో పోటీ పడలేకపోతున్నారు. అదేవిధంగా కాకినాడ రూరల్, కరప మండలాల్లో గ్రూపులు ఏర్పడ్డాయి. మిత్రపక్షంగా ఉన్న బిజెపి కనీసం వందమంది నాయకులు, క్యాడర్ ను కూడా ప్రచారానికి తేలేని పరిస్థితి. వారెవరు పెద్దగా ప్రచారంలో లేరు. నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న రంబాల వెంకటేశ్వరరావు అప్పుడప్పుడు తిరుగుతున్నారు. బీజేపీ నుంచి ఏఒక్కరు సహకరించలేదు. ఇక టిడిపిలో రెండు వర్గాలు ఉన్నాయి. ఈ వర్గాల మధ్య పోరు ఉంది. మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్తిబాబు, రూరల్ కో కోఆర్డినేటర్ కటకంశెట్టి బాబి రెండు వర్గాలుగా విడిపోయారు. బాబి తనదే పై చేయి అని నిరూపించుకున్నారు. పూర్తిగా పిల్లి వర్గాన్ని అణగదొక్కి తన పట్టు పెంచుకునేందుకు ఎన్నికలను బాబి వినియోగించుకున్నారు. మరో వ్యక్తి శ్రీనివాస్ బాబా. అలిగి దూరంగా కూర్చున్నారు. ఆయనను ప్రచారంలో తీసుకొచ్చినా ఆయన ప్రభావం అంతంత మాత్రమే. మరో వ్యక్తి వి.వై. దాస్. కాపు సామాజికవర్గాన్ని టార్గెట్ చేసి ఆయనను తీసుకొచ్చారు. అయితే ఆయన ముద్రగడ అనుచరునిగా సుదీర్ఘకాలం పనిచేశారు. దాంతో దాసును నమ్మలేని పరిస్థితి ఏర్పడింది. కర్ణుడి చావుకు సవాలక్ష కారణాలు అన్న చందన నానాజీని నిర్వీర్యం చేసేందుకు ఈ గ్రూపు తగాదాలు, వ్యక్తిగత పోరు పెరిగిపోయాయి. మొత్తం మీద నానాజీ అయితే పోటీ ఇస్తున్నారు. వైసిపి పూర్తిగా ఓట్లను చీల్చే కార్యక్రమంతో పాటు కొన్ని సామాజికవర్గాలను కొనుగోలు చేసే ప్రయత్నం కూడా చేసింది. దీంతో ఎవరు గెలుస్తారు అన్న చర్చ ప్రారంభమైంది.

# ధర్మం మా వైపే ఉంది

-ఎన్నికలలో అన్ని నియోజక వర్గాల్లో విజయం సాధిస్తాం
-మేము చేసిన అభివృద్ధిని గుర్తు చేయడం కోసమే రోడ్ షో ఏర్పాటు
-భారీ ర్యాలీ నిర్వహించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ధర్మం మావైపే ఉందని జరగబోయే ఎన్నికలలో అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధిస్తామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం తిలక్ రోడ్ లోని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుంచి ఎన్నికల ప్రచార భారీ బైక్ ర్యాలీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ భారీ బైక్ ర్యాలీలో రుడా ఛైర్మెన్ రౌతు సూర్యప్రకాశరావు, పరిశీలకులు రావిపాటి రామచంద్ర రావు, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ సతీమణి, వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక, వైఎస్ఆర్సిపి రాజమండ్రి సిటీ పార్టీ అధ్యక్షులు అడపా శ్రీహరి, రాష్ట్ర ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కానుబోయిన సాగర్, రాష్ట్ర లిడ్ క్యాప్ రాష్ట్ర డైరెక్టర్ తగరం సురేష్ బాబు, ఇన్నీస్ పేట అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ గేడి అన్నపూర్ణ రాజు, డైరెక్టర్ గుత్తుల భాస్కర్, ఎన్వీ శ్రీనివాస్, అజ్జరపు వాసు, నక్క శ్రీ నగేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి అప్పటి నుంచి పేదరికం తగ్గించారని అన్నారు. 50 వేల కోట్లు ఖర్చుతో నాలుగు లక్షల ఉద్యోగాలు ఇచ్చారని అన్నారు.వీటిలో 1.90 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు అని తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్న కాలంలో కేవలం 30 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని అన్నారు. ఈ బీసీ నేస్తం ద్వారా అగ్రవర్ణాలలోనే పేదలను ఆదుకునేందుకు కాపు నేస్తం వంటి పథకాలు అమలు చేశారని అన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ 25 లక్షలకు పెంచారని అన్నారు. బిజెపి, టిడిపి, జనసేన, కూటమికి ప్రజలలో ఆదరణ లేదని అన్నారు. రానున్న ఎన్నికలలో ఈ కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ధర్మం మా పట్లే ఉందని ప్రజలలో అద్భుతమైన స్పందన లభిస్తుందని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో వంద శాతం విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఫ్లయింగ్ ఆర్టిస్టులు రాజమండ్రి నుంచి పోటీ చేసేందుకు వస్తున్నారని, ప్రజలు స్థానికులకే పట్టం కడతారని అన్నారు. ధర్మం వైపు ప్రజలు పోరాటం చేస్తారని వివరించారు.

## రాజమండ్రిలో భరత్ విజయం తథ్యం

-టీడీపీకి కౌంట్ డౌన్ స్టార్ట్..
-వైసీపీ విజయ దుందుభి మ్రోగించబోతోంది..
-టీడీపీ కుతంత్రాలకు ఇక చెల్లు చీటీ..
-మాజీ ఎమ్మెల్యే, రుడాఛైర్మన్‌రౌతు సూర్యప్రకాశరావు జోస్యం..



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రాజమండ్రి సిటీలో టీడీపీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని, సిటింగ్ ఎంపీ మార్గాని భరత్ రామ్ సిటీ ఎమ్మెల్యేగా విజయం సాధించబోతున్నారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీనియర్ నేత, రుడా ఛైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు జోస్యం చెప్పారు. ఎన్నికల ప్రచార ఘట్టం ఆఖరి రోజు శనివారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రుడా ఛైర్మన్ రౌతు మాట్లాడుతూ రాజమండ్రి సిటీ ఎన్నికలలో భరత్ అధిక మెజారిటీతో విజయం సాధించడం తథ్యం అన్నారు. రాజమండ్రి అసెంబ్లీ చరిత్రలోనే రికార్డు బ్రద్దలు కొట్టబోతోందని చెప్పారు. ఎంపీగా భరత్ నగరాభివృద్ధికి చేసిన కృషి సామాన్యమైనదేమీ కాదన్నారు. ప్రజల మధ్యనే ఉంటూ, వారి కష్ట నష్టాలలో పాలుపంచుకుని ఒక కుటుంబ సభ్యునిలా మమేకం కావడం ఎంపీ భరత్ కే దక్కిందన్నారు. సామాన్యుల్లో ఒకరిగా ఆయన చొచ్చుకుపోయారని, వారందరి అభిమానాన్ని భరత్ సంపాదించారని చెప్పారు. అలాగే రాజమండ్రి నగర అభివృద్ధి విషయంలో భరత్ ఒక ఎంపీగా ఎంతో శ్రమించారంటూ కితాబునిచ్చారు. తను పుట్టి పెరిగిన ఊరుకు మంచి చేయాలనే భరత్ సంకల్పం రాజమండ్రి నగర రూపురేఖలే మార్చేలా చేసిందన్నారు. రాజమండ్రిని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఎంతోమంది వచ్చి వెళ్ళారు కానీ..ఏ ఒక్కరూ నగర అభివృద్ధి విషయాన్ని పట్టించుకోలేదని అన్నారు.ఎన్డీఏ ప్రభుత్వంలో భాగస్వామ్య పార్టీగా ఉన్నప్పుడు, మాజీ ఎంపీ మురళీమోహన్ కూడా ఈ ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మించలేదంటే నగరంపైనా, ప్రజలపైనా వీరికున్న నిర్లక్ష్యం ఎటువంటిదో స్పష్టం అవుతుందన్నారు. ఎంపీగా భరత్ నగరంలో ఒకటీ రెండు అభివృద్ధి పనులు కాదు..ఎన్నో చేసి ప్రజలందరి చేతా శభాష్ అనిపించుకున్నారు. ఎంపీగా నూరు శాతం మార్కులు సంపాదించుకున్నారు. ప్రజలందరికీ భరత్ పై పూర్తివిశ్వాసం, ఏదైనా చేయగలడనే నమ్మకం ఉందని..ఎమ్మెల్యేగా మరింత రెట్టించిన ఉత్సాహంతో భరత్ చేయగలడనే అభిప్రాయం ఉందన్నారు. ఎమ్మెల్యేగా భరత్ ను గెలిపించాలనే ప్రజల నిర్ణయాన్ని ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా మార్చలేరనేది తన నమ్మకమని రౌతు సూర్యప్రకాశరావు చెప్పారు.

ర్యాలీకి నగరంలోని అన్ని వార్డుల నుంచి స్వచ్ఛందంగా తరలి రావడమే ఇందుకు నిదర్శనంగా తెలిపారు. టీడీపీ కౌంట్ డౌన్ స్టార్టయిందని..మరో 48 గంటల్లో తమ ఎమ్మెల్యేగా మార్గాని భరత్ రామ్‌కు ప్రజలంతా ఓట్లువేసి తమ అభిమానాన్ని చాటుకోనున్నారని రౌతు తెలిపారు. ఈ ఎన్నికలలో రాజమండ్రి ఎమ్మెల్యే, ఎంపీ స్థానాలు వైఎస్సార్ సీపీ ఖాతాలో జమ కానున్నాయని రౌతు సూర్యప్రకాశరావు జోస్యం చెప్పారు.


# ఎంపీగా పురందేశ్వరి విజయం.. రాజమండ్రి అభివృద్ధికి సోపానం

-బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక..



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు స్వర్గీయ ఎన్టీ రామారావు కుమార్తె దగ్గుబాటి పురందేశ్వరి గారి విజయం.. రాజమహేంద్రవరం అభివృద్ధికి సోపానమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నర్సిపల్లి హారిక పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యులు పురందేశ్వరి గారిని గెలిపించుకుంటే కేంద్రంలో మంత్రిగా కూడా అవకాశం దక్కుతుందని.. తద్వారా రాజమహేంద్రవరం మరింతగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందిస్తున్న సంక్షేమం ..అభివృద్ధి.. ఆంధ్రప్రదేశ్కు అత్యవసరమన్నారు. కొంతమంది బిజెపిని మతతత్వ పార్టీగా ముద్ర వేసి దుష్ప్రచారం చేస్తున్నారని... కానీ అన్ని వర్గాలకు న్యాయం చేస్తే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు కుమార్తెగా... ప్రజల కష్టాలను తెలిసిన నాయకురాలిగా... రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన పురందేశ్వరి గారిని స్థానికత పేరుతో దూరం చేసుకోవడం.. ఎంత మాత్రం సరికాదన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ నుంచి అఖండ మెజార్టీతో పురందేశ్వరిని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని హారిక పిలుపునిచ్చారు.

## వెంకన్న సన్నిధిలో నారా భువనేశ్వరి ప్రత్యేక పూజలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వెంకటేశ్వరస్వామివారిని శనివారం మాజీముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, ఆమె సోదరి లోకేశ్వరి దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి జిల్లా టిడిపి అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి స్వాగతం పలికి స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## పెద్దాపురం నియోజకవర్గంలో 2 లక్షల 15వేల 95 మంది ఓటర్లు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పెద్దాపురం నియోజకవర్గంలో 2 లక్షల15వేల 95 మంది ఓటర్లుగా నమోదు అయ్యారు. ఈ మేరకు భారత ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలు, మేరకు ఓటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించనునట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె సీతారామరావు తెలిపారు. నియోజకవర్గంలో 2 లక్షల15 వేల95 మంది ఓటర్లు నమోదు కాగావారిలో పురుషులు 1లక్ష 5 వేల788 మంది, స్త్రీలు1లక్ష,9వేల 294,ట్రాన్స్ జెండర్లు 13మందివఓటర్లు ఉన్నట్లు తెలిపారు. కాగా పెద్దాపురం పట్టణ పరిధిలో41వేల277 మంది, పెద్దాపురం మండల పరిధి 60 వేల 51,సామర్లకోట పట్టణపరిధి 43వేల606 ,సామర్లకోట మండలం 70 వేల 161ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి సంబంధించి 201 పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో పీవో,ఏపీవోల తో పాటు నలుగురు పోలింగ్ సిబ్బంది నియమించినట్లు తెలిపారు.నియోజకవర్గ పరిధిలో 1206మంది సిబ్బంది తమ విధులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 13న జరుగు ఎన్నికలలో తమ ఓటును వినియోగించుకోవాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి,ఆర్డీవో మీడియాకు తెలిపారు.సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మంచి మెజార్టీతో గెలుస్తున్నాం

-చేయని తప్పుకి మా కుటుంబమంతా నలిగింది
-ఏడాదిగా ప్రజా క్షేత్రాన్ని అస్సలు వీడలేదు
-ఇబ్బందుల సమయంలో అండగా నిల్చిన నాయకులు... కార్యకర్తలను మరువలేను
-టికెట్ రాదన్నారు .. వచ్చింది .. గెలుపు కూడా చూపిస్తాం
-టిడిపి, జనసేన, బిజెపి శ్రేణుల సహకారంతో ప్రచారం పూర్తి చేసాం
-కూటమి నాయకులు.. కార్యకర్తలకు కృతజ్ఞతలు
-రాజమండ్రి సిటీ టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్





**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)లి ఈ రోజు మధ్యాహ్నం జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, అధ్యక్షులు వై శ్రీను, బీజేపీ ఇన్‌ఛార్జ్ యెనుముల రంగబాబులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో జరిగిని పరిణామాలు... సరిగ్గా ఏడాది క్రితం తన కుటుంబం పడ్డ ఇబ్బందులు... వేమగిరి వేదికగా జరిగిన మహానాడు... టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడిని రాజమండ్రి సెంట్రల్ జైల్లో అన్యాయంగా ఉంచిన రోజుల్లో సాగించిన ఉద్యమాలు తదితర అంశాలను లిఆదిరెడ్డి శ్రీనివాస్‌లి వివరంగా చెప్పారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... దేవుడు స్క్రిప్ట్ రాస్తాడని తరచూ జగన్ రెడ్డి చెప్పేమాట.. ఇప్పుడది నిజమే అనిపిస్తోంది.. జూన్ 4న కూడా అదే నిజమవుతుంది. సరిగ్గా ఏడాది క్రితం చేయని తప్పుకి మా కుటుంబం ఇబ్బందులతో నలిగిపోయింది.. ఏడాది క్రితం నిన్నటి రోజున అంటే మే 10న అమ్మా, నాన్నల పెళ్లిరోజు. చేయని తప్పుకి నాన్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నన్ను అన్యాయంగా జైలుకి పంపించారు.సరిగ్గాఇదేరోజు అనగా మే 11వ తేదీన రిలీజ్ అయ్యాను.. అప్పట్లో కార్యకర్తలే ముందుండి నడిపించారు.. తోడుగా నిలిచారు.. పసుపు దళం కొండంత అండగా ఉండడాన్ని మరిచిపోలేను.ఇక నుంచి ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజాక్షేత్రంలోనే ఉండాలనిఆనాడే అనుకున్నాను. అప్పటి నుంచిప్రతిరోజూ వార్డుల్లో గడప గడపకు తిరిగాను .. అమరావతి రైతుల పాదయాత్రకు రాజమండ్రిలో ఘనస్వాగతం పలికి, అధికార వైసిపి అరాచక ఆగడాలను అడ్డుకున్న సంగతి తెల్సిందే. ఆ సమయంలో మార్గాని భరత్ రామ్ మత కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నించగా తిప్పికొట్టాం. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట మొదలుపెట్టిన పాదయాత్రలో పాల్గొనడమే కాకుండా ఒక్కో మైలు రాయి అధిగమిస్తుంటే ఇక్కడ ఉత్సవాలు చేసాం. రాజమండ్రి కేంద్రంగా జరిగిన మహానాడు విజయవంతానికి కృషి చేసాను. మహానాడులో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి పరిచయం చేస్తూ సాగించిన పర్యటనకు అనూహ్య స్పందన లభించింది. మరోపక్క చంద్రబాబు చేపట్టిన తెలుగుదేశం పిలుస్తోంది యాత్ర జోరుగా సాగింది.ఇంతలోనే స్కిల్ స్కామ్ అంటూ అన్యాయంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని అరెస్టు చేసి, రాజమండ్రి సెంట్రల్ జైలుకి తరలిస్తే, 53రోజులపాటు ఉద్యమించాం. నారా బ్రాహ్మణి, భువనేశ్వరి తదితరులతో కొవ్వొత్తుల ర్యాలీ, దీక్షలు చేశాం. నారా భువనేశ్వరి సత్యమేవ జయతే దీక్ష, ఉద్యమానికి సంఘీభావంగా విజిల్స్ వేయడం, కంచాలు వాయించడంవంటిఆందోళన కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించాం. అదే సమయంలో జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ రాజమండ్రి వచ్చి చంద్రబాబు నాయుడిని పరామర్శించడం జరిగింది. టీడీపీతో కలిసి ప్రయాణం చేస్తామని పవన్ కల్యాణ్ ఇక్కడే ప్రకటించడం జరిగింది. వార్డుల వారీగా పర్యటనలు, సూపర్ సిక్స్ పథకాల ప్రచారం కొనసాగిస్తూ వచ్చాం. అధికార వైసిపి చేస్తున్న అరాచక పాలన గురించి ఎప్పటికప్పుడు ప్రజల్లో చైతన్యం తెచ్చాం. టికెట్ గ్యారంటీగా వస్తుందని, విజయం మనదేనని చెబుతుంటే, టికెట్ రాదంటూ అధికార వైసిపి వాళ్లు ప్రచారం చేశారు.

వారి దుష్ప్రచారానికి అడ్డుకట్టవేస్తూ చంరబాబు నాయుడు నాకు టికెట్ కేటాయించడంతో వాళ్ళ నోళ్లు మూతపడ్డాయి. టిడిపి, జనసేన, బిజెపి కూటమి గా ఏర్పడడంతో మూడు పార్టీలతో కల్సి ప్రచారం ప్రారంభించాం. ఇది తెలుగుదేశం కంచుకోట.. అయినా ఏమాత్రం ఏమరుపాటు తగదంటూ టీడీపీ, జనసేన, బిజెపి శ్రేణులతో విస్తృత ప్రచారం సాగించాం.. అన్నిచోట్లా ప్రజలు బ్రహ్మరథం పట్టారు.. మే 13 పోలింగ్ నాడు ప్రజలు టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేయడానికి డిసైడ్ అయిపోయారు. ఖచ్చితంగా 50 వేలకు పైగా మెజార్టీతో విజయం సాధిస్తాం. ఎవరెన్ని చేసినా ప్రజల్లో వచ్చిన మార్పుని ఆపలేరు ..ప్రజల కష్టాలు, కడగండ్లు తీరే రోజు వచ్చేసింది.. జూన్ నాలుగున లెక్కింపు రోజున వైసిపికి ఓటిమి ఎంత దారుణంగా ఉంటుందో ప్రజలు చూపించబోతున్నారు.ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిడిపి,జనసేన,బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, పసుపుదళం కార్యకర్తలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ.. సోమవారం జరిగే పోలింగ్ సందర్భంగా రాజమండ్రి సీటీ నుంచి బ్యాలెట్ లో ఒకటో నెంబర్ గుర్తు ఎదురుగ సైకిలు గుర్తుపై ఓటువేసి నన్ను, అలాగే పార్లమెంట్ బ్యాలెట్‌లో నాలుగో నెంబర్ ఎదురుగ ఉన్న కమలం గుర్తుపై ఓటు వేసిరాజమండ్రి ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలందరినీ మనస్ఫూర్తిగా వేడుకుంటున్నాను. అనంతరం విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆదిరెడ్డి శ్రీనివాస్ సమాధానాలు చెప్పారు.

# ఆత్మ సాక్షిగా ఓటేయ్యండి

-కమలంకు ఓటేసి న్యాయానికి పట్టం గట్టండి
-వైకాపా గెలిస్తే అనపర్తి రావణ కాష్టమే
-రౌడీయుజంతో ప్రజలను శాసిస్తాడు
-చేసిన తప్పులకు ఓటు తోనే బుద్ధి చెప్పాలి
-కూటమి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు
-బీజేపీ యంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు దగ్గుపాటి, నల్లమిల్లి



**పెదపూడి, మేజర్‌న్యూస్ :** మరొకసారి వైకాపాకు ఓటేసి డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డినుగెలిపిస్తే అనపర్తి ఇకరావణకాష్టంగా మారుతుం దని రాజమహేంద్రవరం బీజేపీయంపిఅభ్యర్థినిదగ్గుపాటి పురందేశ్వరి ,అనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హెచ్చరించారు. పెదపూడి మండలం పుట్టకొండ,సంపర,కాండ్రేగుల,శహపురం, అచ్యుతపురత్రయంరామేశ్వరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగం గా రోడ్ షో నిర్వహించారు. గ్రామాగ్రామన జన సేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు ఎన్‌డిఎ అభ్యర్థులకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పూల దండలు హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా దగ్గుపాటి పురందేశ్వరి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గంలో వైకాపా నాయకులు కొట్లాది రూపాయల అవినీతికి పాలపడినట్లు ఆరోపించారు. వైకాపా అధికారం లోకి వస్తే సామాన్యులు ధైర్యంగా బ్రతికే పరిస్థితి ఉండదన్నారు. నియంత పాలన సాగుతుందన్నారు. అలాంటి వ్యక్తికి ఒక్క ఓటు కూడా ఎవ్వరూ వేయకూడదన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా ఆదరించే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ని ప్రజలు గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. పింఛను దారులు జూన్ నెలలో 7000 తీసుకోవడంతో పాటు నెల నెలా 4000 పింఛను అందుతుందన్నారు. ప్రజలు తమ విలువైన రెండు ఓట్లను కమలం గుర్తుపై వేసి అభివృద్ధిని గెలిపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ ఆస్తులను కాపాడుకోవాలంటే ప్రజలు కమలం గుర్తు పై ఓటయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.